## తెలంగాణాలో సామజిక , సాంస్కృతిక , రాజకీయ చైతన్యం (FOR TSPSC )(Part – 2 )

ప్రాతూరి పోతయ్య శర్మ
8143189271

1) హైదరాబాద్ లో ఆర్య సమాజ్ ఎప్పుడు స్థాపించారు ?

   జవాబు : 1892

2) 1932 వరకు ఎవరు ఆర్య సమాజ్ అధ్యక్షులు గా ఉన్నారు ?

   జవాబు : కేశవ రావు కో రాట్ కర్

3) 192 9 లో హైదరాబాద్ సంస్థానం లోని కన్నడ ప్రాం తం లో దేన్నీ స్థాపించారు?

   జవాబు : దీన్ దార్ ఉద్యమం

4) దీన్ దార్ ఉద్యమం ఎవరు ప్రారంభించారు ?

   జవాబు : సిద్దిఖి దీన్ దార్

5) వేదిక్ ఆదర్శ్ అనే ఉర్దూ వార పత్రిక ఎవరు 1934 లో స్థా పించారు ?

   జవాబు : ఆర్య సమాజ్

6) దేన్నీ తెలంగాణా కాలాపాని అని పిలిచే వారు ?

   జవాబు : మహబూబ్ నగర్ జిల్లా లో ని మామనూర్ జైలు

7) ఆర్య సమాజ నాయకు డైన రామచందర రావు ని వందే మాతరం రామచందర రావు అని ఎందుకు అన్నారు ?

   జవాబు : మామనూర్ జైల్లో తీవ్రం గా కొట్టి , చిత్ర హింసలు పెట్టినా ఆయన 'వందే మాతరం ' నినాదం మానలేదు

8) ఆర్య సమాజ్ వారు , హైదరాబాద్ లో కేశవ మెమోరియల్ విద్య సంస్థ ను ఎప్పుడు స్థాపించారు ?

   జవాబు : జూలై 29, 1940

9) 192 7 లో ఎవరు మజ్లిస్ ఇత్తేహదుల్ ముస్లి మీన్ ఎవరు స్థా పించారు ?

జవాబు : బహదూర్ యార్ జంగ్

10) 1944 లో బహదూర్ యార్ జంగ్ మరణించిన తర్వాత ఎవరు మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అద్యక్షు డై నాడు ?

జవాబు : ఖాసిం రజ్వి

11) 190 6 లో భాగ్య రెడ్డి వర్మ హైదరాబాద్ లో దేన్నీ స్థాపించాడు

జవాబు : జగన్ మిత్ర మండలి (తెలంగాణా లో ఇదే మొట్ట మొదటి దళిత సంస్థ )

12) జగన్ మిత్ర మండలి తొలి దశలో ఎవరు ముఖ్య పాత్ర పోషించారు

జవాబు : భాగ్య రెడ్డి వర్మ మరియు అరిగే రామస్వామి

13) 19 11 లో 'మన్య సంఘం' స్థా పించిన దేవరు

జవాబు : భాగ్య రెడ్డి వర్మ

14) ఘూస్ మండి , సికింద్రాబాద్ లో మరొక 'మన్య సంఘం' స్థాపించిన దేవరు

జవాబు : అరిగే రామస్వామి

15) 19 24 లో మన్య సంఘం ను భాగ్య రెడ్డి వర్మ దేనిగా మార్చాడు ?

జవాబు : ఆది హిందూ సోషల్ సర్వీస్ లీగ్

16) సికింద్రాబాద్ లో ఆది హిందూ జతీయోన్నతి సభ ను ఎవరు స్థాపించారు

జవాబు : అరిగే రామస్వామి

17) భాగ్య రెడ్డి వర్మ (1888 – 1939 ) అసలు పేరు ఏది

జవాబు : మాదరి భాగయ్య ( మే 22, 188 8 జన్మ దినం ) . తర్వాత భాగ్య రెడ్డి గా తన పేరు మార్చు కున్నాడు

18) 1913 లో భాగ్య రెడ్డి కి వర్మ అనే బిరుదు ఎవరు ఇచ్చారు

జవాబు : ఆర్య సమాజ్

19) భాగ్య రెడ్డి వర్మ దేన్ని అభి మానిం చాడు

జవాబు : బౌద్ధ ధర్మాన్ని

20) సికింద్రాబాద్ లోని కుమ్మన గూడా ప్రాంతం లో 'సునీత బాల సమాజం ' స్థాపించిన దేవరు

జవాబు : అరిగే రామ స్వామి ( 1885 – 1973 )

21) 192 4 లో ' ఆది హిందూ జతీయోన్నతి సభ ' స్థాపించిన దేవరు

జవాబు : అరిగే రామస్వామి

22) బి . యస్ . వెంకట్రావు ఎవరి అనుచరుల్లో ప్రముఖుడు

జవాబు : డాక్టర్ బి. ఆర్ . అంబేద్కర్

23) 1922 లో 'ఆది ద్రావిడ సంఘాన్ని ' స్థాపించిన దేవరు ?

జవాబు : బి. యస్ . వెంకట్రావ్

24) 1927 లో ఆది హిందూ మహా సభ ను స్థా పించిన దేవరు

జవాబు : బి . ఆర్ . వెంకట్రావ్

25) 194 7 లో మీర్ లాయక్ ఆలీ నాయకత్వం లో మంత్రి వర్గం లో విద్య శాఖ మంత్రిగా పనిచె సిందేవరు

జవాబు : బి. ఆర్. వెంకట్రావ్ . ఈయన్ని మిత్రులు ప్రేమగా ' రావు సాహెబ్ ' అని సంభో దిం చే వారు